**పి యం ఎం వై పథకము నందు ముద్ర రుణాల పై బహుళ సమాధానాల ప్రశ్నలు**

**ప్ర:1. పిఎంఎంవై అంటే ఏమిటి?**

ఎ) ప్రధానమంత్రి మనీయోజన

బి) ప్రధానమంత్రి ముద్రయోజన

సి) ప్రైమరీమనీమార్కెటుయోజన

**ప్ర: 2. పిఎంఎంవైద్వారా లభించే గరిష్టరుణం మొత్తం ఎంత?**

ఎ) రూ. 5.00 లక్షలు

బి) రూ. 10.00 లక్షలు

సి) రూ. 50.00 లక్షలు

**ప్ర: 3. "శిశు" శ్రేణిలో ఎంత రుణం తీసుకొనవచ్చును?**

ఎ) రూ. 10,000/-

బి) రూ. 50,000/-

సి) రూ. 1,00,000/-

**ప్ర: 4. 5 లక్షల రుణం ఏ శ్రేణి క్రిందకు వస్తుంది?**

ఎ) శిశు

బి) కిశోర్

సి) తరుణ్

**ప్ర: 5. ముద్రరుణాన్ని ................కు సంబంధించిన కార్యకలపాల నిమిత్తము ఉపయోగించుకొనవచ్చును?**

ఎ) తయారీ, ప్రాసెసింగ్, వ్యాపారం,సేవలు

బి) వ్యక్తిగత రుణం

సి) షేర్లలో, కమోడిటీస్ పై, ప్రైమరీ, సెకండరీ మార్కెట్లలో పెట్టుబడి పెట్టడానికి

**ప్ర: 6. పిఎంఎంవై రుణం ఏ అవసర నిమిత్తము యిస్తారు?**

ఎ) ఆదాయకల్పన కోసం

బి) వినియోగం కోసం

సి) పై రెండింటి కోసం

**ప్ర: 7. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల గురించి పిఎంఎంవై పథకం ద్వారా రుణం పొందదానికి బ్యాంకులకు ఎలాంటి హామీ/పూచీకత్తు ఇవ్వాల్సివుంటుంది ?**

ఎ) స్థిర లేక చరాస్తుల తనఖా

బి) మూడో వ్యక్తి హామీ

సి) ఏదీ అవసరం లేదు

**ప్ర: 8. పిఎంఎంవై రుణం ఎవరు తీసుకొనవచ్చును?**

ఎ) భారతీయపౌరుడెవరైనాసరే

బి) భారతదేశంలో స్థాపించబడిన ఫర్మ్, కార్పొరేటు సంస్థ, కంపెనీ లేదా మరేదైనా సంస్థ

సి) పై రెండూ

**ప్ర: 9. పిఎంఎంవై రుణం ఏ సంస్థ నుంచి పొందవచ్చును?**

ఎ) ప్రభుత్వరంగ బ్యాంకులు, ప్రయివేటురంగ బ్యాంకులు, విదేశీబ్యాంకులు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మరియు ఎన్‌బిఎఫ్‌సిలు, ఎంఎఫ్‌ఐలు

బి) ముద్రనుంచి నేరుగా

సి) పై రెంటి నుంచి

**ప్ర: 10. బ్యాంకు నుంచి పిఎంఎంవై రుణం ....................తీసుకొనవచ్చును**

ఎ) బ్యాంకుతో బ్యాంకింగు సంబంధం ఉన్నఖాతాదారు

బి) ఖాతాదారుకు అంతకుముందు బ్యాంకుతో ఎటువంటి సంబంధం (పొదుపు/కరెంటుఖాతా) లేనివారు

సి) పై రెండునూ

**ప్ర: 11. పిఎంఎంవై రుణాల్లో ముద్ర నిర్వహించే పాత్ర ఏమిటి?**

ఎ) ముద్ర నేరుగా రుణమిచ్చే సంస్ద. చిన్న, సూక్ష్మయూనిట్ల వ్యాపారులకు పిఎంఎంవైలో నేరుగా రుణమిస్తుంది

బి) అన్ని బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఎంఫ్‌ఐలు పిఎంఎంవై రుణాలను వివిధ శ్రేణుల వినియోగదారులకు వారి అవసరాన్ని బట్టి రుణం ఇవ్వటానికి ఈ సంస్థలకు పున:రుణ ఏజెన్సీలా పనిచేస్తుంది.

సి) బ్యాంకులని నియంత్రణ చేస్తుంది.

**ప్ర: 12. రుణగ్రహీతలు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముద్రకార్డు ద్వారా సులభంగా రుణం తీసుకోవచ్చు. ఇది-----**

ఎ) మంజూరు చేసిన పరిమితి ఉన్న డెబిట్ కార్డు

బి) క్రెడిట్ కార్డు

సి) సాధారణ డెబిట్ కార్డు

**ప్ర: 13. ఏ చెల్లింపు వేదికపై ముద్ర డెబిట్ కార్డు పని చేస్తుంది?**

ఎ) రూపే

బి) వీసా

సి) మాస్టర్ కార్డు

**ప్ర: 14. ముద్రకార్డు ఉపయోగమేమిటి?దానిని ఎలా ఉపయోగించాలి?**

ఎ) ఎటిఎం నుంచిగాని, బిజినెస్ కరస్పాండెంటు నుంచి గాని నగదు తీసుకోవడంకోసం

బి) పాయింట్ ఆఫ్ సేల్ (POS) యంత్రాన్ని ఉపయోగించి కొనుగోళ్ళు చేయడానికి

సి) పై రెండూ.

**ప్ర: 15. PMMY లబ్దిదారునికి ముద్ర కార్డు ఎవరు జారీ చేస్తారు?**

ఎ) బ్యాంకులు నేరుగా కాని, ఎంఎఫ్‌ఐలతో కలిసి కాని

బి) ఎంఎఫ్‌ఐలు నేరుగా

సి) ముద్ర

**ప్ర: 16. పిఎంఎంవై రుణాలు .....................................ఇవ్వవచ్చును.**

ఎ) భారతదేశంలో ఉన్న అన్ని బ్యాంకులు

బి) భారతదేశంలో నోటిఫై చేసిన ప్రాంతాలు మాత్రమే

సి) భారతదేశంలోనూ విదేశాలలోనూ ఉన్న అన్ని బ్యాంకులు

**ప్ర: 17. బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఎంఎఫ్‌ఐలు రుణగ్రహీతలకు ఇచ్చే పిఎంఎంవై రుణాల పై వడ్డీరేట్లు ఎలా ఉంటాయి?**

ఎ) బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఎంఎఫ్‌ఐలు ఆర్‌బిఐ మార్గదర్శకాలకి అనుగుణంగా సహేతుకమైన వడ్డీరేట్లు నిర్ణయిస్తాయి.

బి) ముద్ర నిర్దేశించిన రేటు

సి) ఆర్‌బిఐ నిర్దేశించిన ఒకే వడ్డీరేటు

**ప్ర: 18. పిఎంఎంవై రుణాలు చెల్లించడానికి  కాలపరిమితి ఎంత?**

ఎ) 1 సం॥

బి) 2 సం॥లు

సి) వ్యాపారంలో వచ్చే నగదు రాబడిని బట్టి, రుణం ఇచ్చే సంస్థ నిర్ణయించిన దానిని బట్టి

**ప్ర: 19. రుణాలు మంజూరు చేయని పక్షంలో బ్యాంకు అధికారులపై ఫిర్యాదు చేసే పద్ధతి ఏమిటి?**

ఎ) బ్యాంకు యొక్క ప్రాంతీయ ఉన్నత అధికారికి తెలియ చేయవచ్చును.

బి) వినియోగదారులు పిఎంఎంవై-బ్యాంకు నోడల్ అధికారులకి, పిఎంఎంవై మిషన్ ఆఫీసుకు, పిఎంఎంవై టోల్ ఫ్రీ నెం.కు ఫోను చేసి ఫిర్యాదు చేయవచ్చు

సి) పైన చెప్పిన రెండూ

**ప్ర: 20. ముద్ర  రుణం పొందడానికి సమర్పించవలసిన పత్రాలేమిటి?**

ఎ) ప్రామాణిక రుణదరఖాస్తు

బి) కెవైసి,ఇంకా రుణం ఇచ్చే బ్యాంకు/ఎన్‌బిఎఫ్‌సి/ఎంఎఫ్‌ఐ అంతర్గత మార్గదర్శకాలప్రకారం కావలసిన పత్రాలు.

సి) పై రెండూ

**ప్ర: 21. జాతీయ స్థాయిలో పిఎంఎంవై అమలును, ప్రగతిని ఎవరు పర్యవేక్షిస్తారు?**

ఎ) ముద్ర/ఆర్థిక సేవల విభాగం

బి) రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్‌బిసి)

సి) రెండూ

**ప్ర: 22. రుణం ఇచ్చే సంస్థల వివరాలు, పిఎంఎంవై రుణాలకు సంబంధించిన 'తరచుగా అడిగే ప్రశ్నలకు' సంబంధించిన సమాచారం ఎక్కడ దొరుకుతుంది?**

ఎ) డిఎఫ్ఎస్ వెబ్‌సైటు

బి) పిఎంఒ వెబ్‌సైటు

సి) ముద్ర వెబ్‌సైటు

**ప్ర: 23. చిన్న/సూక్ష్మవ్యాపార సంస్థల నిర్వహణ/ఏర్పాటుకు సంబంధించి నమూనా ప్రాజెక్టు వివరాలు ఇక్కడ లభిస్తాయి**

ఎ) డిఎఫ్ఎస్ వెబ్‌సైటు

బి) ముద్ర వెబ్‌సైటు

సి) పిఎంఒ వెబ్‌సైటు

ప్ర: 24. 'ముద్ర'ను ఏర్పాటు చేసింది ఎవరు?

ఎ) భారత ప్రభుత్వం

బి) ఆర్ బి ఐ

సి) సెబి

ప్ర: 25. రూ 10 లక్షల వరకు-------- తేదీన గాని, ఆ తర్వాతగాని బ్యాంకులు, ఎన్ బి ఎఫ్‌సిలు, ఎంఎఫ్ఐలు చిన్న వ్యాపార ఆదాయ కల్పన కార్యకలాపాలకి మంజూరు చేసిన రుణాలను 'పిఎంఎంవై రుణాలు' అంటారు

ఎ) 18-03-2015

బి) 08-04-2015

సి) 20-05-2015

ప్ర: 26. పిఎంజెడివై క్రింద మంజూరు చేసిన ఓవర్ డ్రాఫ్టులో ఎంత మొత్తాన్ని పిఎంఎంవై క్రింద ముద్ర రుణంగా వర్గీకరిస్తారు?

ఎ) రూ. 5,000/-

బి) రూ. 10,000/-

సి) రూ. 15,000/-

ప్ర: 27. క్రింది రుణగ్రహీతలలో పిఎంఎంవై క్రింద ముద్ర రుణాలు పొందడానికి అర్హులు ఎవరు?

ఎ) పెద్ద కార్పొరేట్లు

బి) మునిసిపల్ కార్పొరేషన్లు

సి) పండ్లు, కూరగాయలు అమ్మేవారు

ప్ర: 28. పిఎంఎంవై క్రింద మంజూరు చేసిన మొత్తం రుణాల సమాచారాన్ని బ్యాంకులు / ఎన్‌బిఎఫ్‌సిలు / ఎంఎఫ్ఐలు /ప్రజలు ఇక్కడి నుంచి తెలుసుకోవచ్చు

ఎ) డి ఎఫ్ ఎస్ వెబ్‌సైటు

బి) ముద్ర పోర్టల్

సి) పి ఎం ఓ వెబ్‌సైటు

ప్ర: 29. డి ఎఫ్ ఎస్, రేటింగ్ ఏజెన్సీలు, ఎం.ఫిన్, సాధన్ మరియు ఇతర రుణం ఇచ్చే సంస్థలను సంప్రదించి ముద్ర రూపొందించిన ........................ను రుణం యిచ్చే సంస్థలు అనుసరిస్తాయి.

ఎ) ముద్రలోన్ కోడ్ ఆఫ్ లెండింగ్

బి) ముద్రలోన్ చార్టర్

సి) పిఎంఎంవైలోన్ చార్టర్

ప్ర: 30. ఆదాయకల్పన కోసం ఏరకం ఎం ఎస్ ఇ వ్యాపారాలకు ముద్ర పథకం వర్తిస్తుంది?

ఎ) కొత్తగా ఏర్పాటైనవి

బి) ఉన్నవ్యాపారానికి వ్యాపార విస్తరణకు, లేదా పెంపొందించటానికి

సి) ఎ,బి లు రెండూ

సమాధానాలు

1 – బి

2 – బి

3 – బి

4 – బి

5 – ఎ

6 – ఎ

7 – సి

8 – సి

9 – ఎ

10 – సి

11 – బి

12 – ఎ

13 – ఎ

14 – సి

15 – ఎ

16 – ఎ

17 – ఎ

18 – సి

19 – సి

20 – సి

21 – ఎ

22 – సి

23 – బి

24 – ఎ

25 – బి

26 – ఎ

27 – సి

28 – బి

29 – బి

30 – సి